విశాలాంధ్ర గోదావరి జిల్లా
కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

జగన్ పాలన వైఫల్యాలపై
6 నుంచి సీపీఐ జనంబాట

సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు

విశాలాంధ్ర-రాజమండ్రి : నాలుగున్నర సంవత్సరాల జగన్మోహన్ రెడ్డి పరిపాలన అస్తవ్యస్థంగా తయారయ్యిందని అనేక ప్రధాన లోపాలపై నవంబర్ 1 నుండి 15 వరకు సీపీఐ జనం బాట నిర్వహిస్తున్నామని సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు పిలుపు నిచ్చారు. మంగళవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో పార్టీ సమావేశం జరిగింది. మధు మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు వస్తాయా, ఈ అరాచక పాలన ఎప్పుడు పోతుందా అని ప్రజలు ఎదురు చూస్తు న్నారని అన్నారు. దశలవారి మద్యనిషేధం చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి ఈ నాలుగేళ్ళు మద్యం మాఫియా నడుపుతున్నారని అన్నారు. టిడ్కో గృహాలు ఇప్పటికీ లబ్ధిదారులకు ఇవ్వక పోవడం దారుణమని పేర్కొన్నారు. జగనన్న గృహాలకు మౌలిక వసతులు లేవని అన్నారు. దళిత ప్రభుత్వం అనే చెప్పుకునే ముఖ్యమంత్రి దళిత సంక్షేమ పథకాలను రద్దుచేశారని గుర్తు చేశారు. రాష్ట్రంలో నిరుద్యోగం తీవ్రంగా పెరిగిందని అన్నారు. పలు ప్రజా సమస్యలపై 15 రోజులపాటు ప్రతి వార్డులో ప్రతి వ్యక్తిని కలిసి ప్రజలను చైతన్యం చేసి వచ్చే ఎన్నికల్లో అన్నివర్గాల ప్రజలు బుద్ధి చెప్పాలని మధు పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో జట్లుసంఘం అధ్య క్షులు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కుండ్రపు రాంబాబు, నగర కార్యదర్శి వి. కొండలరావు, సహాయ కార్యదర్శి సప్ప రమణ తదితరులు మాట్లాడారు.

యువత సాంప్రదాయ క్రీడల్లో భాగస్వాములుకావాలి

విశాలాంధ్ర - కాకినాడ రూరల్ : కొవ్వూరు గ్రామపంచాయతీ, తారకరామ నగర్‌లో మొట్టమొదటిసారిగా సాంప్రదాయమైన దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిపారు. మాజీ మంత్రి, కాకినాడ రూరల్ శాసనసభ్యులు కురసాల కన్నబాబు ఆదేశాల మేరకు ఉప సర్పంచ్ పబ్బినీడి రమేష్ బాబు ఆధ్వర్యంలో ప్రత్యేకంగా మహిళలకు ఈ పోటీలు నిర్వహించారు. జల్దీ ఫైవ్, ముగ్గుల పోటీలు, మ్యూజికల్ చైర్స్, టగ్ ఆఫ్ వార్ బాల బాలికలకు"ఫ్యాషన్ షో" నిర్వహించి అనంతరం గెలుపొందిన విజేతలకు కొవ్వూరు గ్రామ సర్పంచ్ పిల్లి చక్కరావు చేతుల మీదుగా బహుమతులు అందించారు. ఈ సందర్భంగా కొవ్వూరు ఉపసర్పంచ్ పబ్బినీడి రమేష్ బాబు మాట్లాడుతూ నేటి యువత సాంప్రదాయ క్రీడలను ప్రోత్సహించాలని సూచించారు. ముఖ్యంగా ఈ రోజుల్లో పిల్లలు సెల్ ఫోన్లకు, టీవీలకు అడిట్ అయిపోతున్నారు. ఇటువంటి కార్యక్రమాలు వల్ల పిల్లలు మానసికంగానూ, శారీరకంగా దృఢంగా తయారవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు గ్రామ సర్పంచ్ పిల్లి చక్కరావు, ఉప సర్పంచ్ పబ్బినీడి రమేష్ బాబు, ఎంపీటీసీ1 ఊబా నాగమణి శ్రీను, వార్డ్ మెంబర్స్ గుత్తుర్తి సంధ్య రాజేష్, పంతాడి ధర్మారావు, మేడలైన్ ఇన్-ఛార్జ్ పోలవరపు నూకరాజు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సహాయం చేయాలన్నదే లక్ష్యం

విశాలాంధ్ర - జగ్గంపేట : అతని లక్ష్యం సేవ చేయడమే. పేద కుటుంబంలో జన్మించినా ఎదుటి వారికి సహాయం చేయాలనే తపనతోనే వివిధ రకాలుగా అనేక మందికి సహాయ పడ్డాడు. అతనే జగ్గంపేట మండలం రాజపూడి గ్రామానికి చెందిన ఎంపిటిసి నంగన శివ నాగేంద్ర. అందరికీ నంగన నానిగానే సుపరి చితుడు. ఎంపిటిసిగా గెలవక ముందు నుండి సుమారు 5 సంవత్స రాలుగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నాడు. గడిచిన 5 ఏళ్లలో సుమారు 150 మంది వరకు వికలాంగ సర్టిఫికెట్స్ తానే స్వయంగా ఆసుపత్రులకు తీసుకువెళ్ళి చేయించాడు. తాను ఎంపిటిసిగా గెలిచిన తర్వాత సుమారు 72 మందికి వికలాంగ సర్టిఫికెట్స్ చేయించినట్లు నాని తెలిపాడు. జగనన్నకు తోడుగా నంగన నాని చారిటబుల్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి త్రాగునీటిని అందిస్తున్నాడు.

జనసేనలో చేరికలు

విశాలాంధ్ర - శంఖవరం : శంఖవరం మండలం నెల్లిపూడి గ్రామంలో విజయదశమి సందర్భంగా యువ నాయకులు తలపంటి బుజ్జి వందలాదిమంది కార్యకర్తలతో కలిసి అట్టహాసంగా జనసేన పార్టీలోకి చేరారు. ప్రతిపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి వరుపుల తమ్మయ్య బాబు, జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి సూర్యకిరణ్ బాబి ఆధ్వర్యంలో తలపంటి బుజ్జి కార్యకర్తల హర్షధ్వానాల మధ్య ప్రజల సమక్షంలో సభను నిర్వహించి పార్టీలోకి చేరారు. ఈ జనసేన సభను శంఖవరం మండల పార్టీ అధ్యక్షులు గాబు సుభాష్ అధ్యక్షతన నిర్వహించారు. నూతనంగా పార్టీలోకి చేరిన బుజ్జి తదితర కార్యకర్తలు అందరికీ తమ్మయ్య బాబు, సూర్యకిరణ్ జనసేన కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

పార్టీ కార్యాలయానికి భూమి పూజ

విశాలాంధ్ర - ముమ్మిడివరం : ముమ్మిడివరం టిటిఆర్ నగర్ నందు తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయానికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తాడి నరసింహారావు దంపతులు శంకుస్థాపన, భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం నియోజకవర్గ ఇన్‌చార్జి రెడ్డి సుబ్రమణ్యం, మాజీ ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, చెల్లి వివేకానంద, గుత్తుల సాయి, నాగిడి నాగేశ్వరరావు, గోలకోటి దొరబాబు, నడింపల్లి శ్రీనివాసరాజు, రెడ్డి శ్రీను తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

జగనాసుర దహనంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - ఉండ్రాజవరం: చంద్రబాబు నాయుడు అక్రమ రిమాండ్ కు నిరసనగా రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు మండలంలోని గ్రామ గ్రామాన మనం చేద్దాం జగనాసుర దహనం కార్యక్రమం టిడిపి శ్రేణుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సంద ర్భంగా సైకో పోవాలి అంటూ రాసిన ప్లకార్డులను మంటలో వేసి దహనం చేసారు. వెలగదుర్రులో జరిగిన ఈ కార్యక్రమంలో నిడదవోలు మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బూరుగుపల్లి శేషారావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉండ్రాజవరం మండలం పార్టీ అధ్యక్షులు సింహాద్రి రామకృష్ణ, ముదునూరి రవీంద్ర రాజు, మంతెన సతీష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ కళ్యాణ్‌చక్రవర్తికి సన్మానం

విశాలాంధ్ర - కాకినాడ : ఎస్‌ఎంఎస్ రోటరీ హాలులో రోటరీ క్లబ్ ఆఫ్ కాకినాడ సమావేశం జరిగింది. క్లబ్ అధ్యక్షులు గోపు కాశీ విశ్వనాథ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఐవి రావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. క్రిటికల్ కేర్, ఎనస్థీషియా విభాగాల్లోవిశిష్ట సేవలందిస్తున్న'రొటేరియన్ డాక్టర్ వై. కళ్యాణ్ చక్రవర్తిని డాక్టర్ ఐవి రావు ఘనంగా సత్కరించారు. డాక్టర్ వై కళ్యాణ్ చక్రవర్తి సేవలను వక్తలు ఈ సందర్భంగా కొనియాడారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ తనకు జరిగిన సన్మానానికి ఉచిత రీతిన కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ సమావేశంలో రోటరీ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎల్ సత్యనారాయణ్ టిక్కూ, క్లబ్ సెక్రటరీ అరిగెల వేంకటేశ్వరరావు బాబీ, పిడిజిలు, రోటరీ ప్రముఖులు, రోటరీ క్లబ్ ఆఫ్ కాకినాడ సభ్యులు పాల్గొన్నారు.

పేదల రక్షకునిగా రంగా

విశాలాంధ్ర - ఉండ్రాజవరం: దివంగత నేత, వంగవీటి మోహనరంగా అభిమానులు ఎవరైనా ఆపదలో ఉన్నట్లు తెలిస్తే వారు పిలవకుండానే హాజరవుతానన్నారు రాధా రంగా మిత్రమండలి రాష్ట్ర అధ్యక్షులు వంగవీటి నరేంద్ర. సోమవారం మండలంలోని చివటం గ్రామంలో శ్రీకృష్ణదేవరాయ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రంగ విగ్రహావిష్కరణకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తొలుత 8 అడుగుల విగ్రహాన్ని ఆవిష్కరించి, గజమాలతో అలంకరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ, సంకల్పం ఉంటే యువత ఏదైనా సాధించవచ్చన్న దానికి ఉదాహరణగా చివటం రంగా అభిమానులు అతి స్వల్ప కాలంలోనే విగ్రహావిష్కరణ ఆలోచన, ఆవిష్కరణ జరగటం నిదర్శనం అన్నారు. ఈ సందర్భంగా తనను చూసేందుకు హాజరైన చివటం, కే సావరం, ఉండ్రాజవరం రంగా అభిమానులకు, మహిళలకు కృతజ్ఞతలు తెలి పారు. ఈ కార్యక్రమంలో కొఠారు సత్యనారాయణ, కుడప రమేష్, వేముల వెంకట సత్యనారాయణ, నార్ని రామకృష్ణ, కాకర్ల కరుణాకర్, శ్రీకృష్ణదేవరాయ యూత్ సభ్యులు, చిన్నారులు పాల్గొన్నారు.

తృటిలో తప్పిన పెను ప్రమాదం

విశాలాంధ్ర - సీతానగరం: తృటిలో పెను ప్రమాదం తప్పింది. మండలంలో గల రఘుదేవపురం గ్రామపంచాయతీ పరిధిలో ఆంజనేయ స్వామి ఆలయం వద్దనున్న విద్యుత్ స్తంభం ఎత్తు తక్కువగా ఉండడంతో ప్రమాదభరితంగా మారింది. మంగళవారం ఉదయం పెద్ద లారీలు ప్రయాణం చేస్తుండగా స్తంభంపై ఉన్న సర్వీస్ వైరు లారీ క్యాబిన్ భాగానికి తగిలి ఊడిపోయింది. అప్రమత్తమైన డ్రైవర్ వెంటనే లారీ నిలిపి కర్ర సహాయంతో వైర్లను తొలగించి ప్రమాదం బారిన పడకుండా తప్పించు కున్నాడు. గత కొంతకాలంగా ఈ విద్యుత్ స్తంభం వల్ల పెద్ద పెద్ద వాహనాలకు ప్రమాదం పొంచి ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాబోయేది ఖరీఫ్ సీజన్ కావడంతో ధాన్యం సేకరణ చేసి పెద్ద పెద్ద లారీలు ఈ రోడ్డుపై రాకపోకలు సాగిస్తాయని ఏ క్షణానైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని, అధికారులు స్పందించి ఈ విద్యుత్ స్తంభం తొలగించి కొత్త విద్యుత్ స్తంభం వెయ్యాలని స్థానికులు కోరుతున్నారు.

బాబుతో నేను భవిష్యత్తు గ్యారెంటీ

విశాలాంధ్ర-పెరవలి : తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు ను వ్యతిరేకిస్తూ నిడదవోలు నియోజకవర్గ టిడిపి నాయకులు కుందుల వీర వెంకట సత్యనారాయణ బాబుతో నేను భవిష్యత్ గ్యారెంటీ అనే కార్యక్రమం లో భాగంగా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు ను ప్రజలకు వివరిస్తూ పెరవలి మండలం, అన్నవరప్పాడు సెంటర్, మల్లేశ్వరం గ్రామంలో ఇంటింటికి కరపత్రాలను పంచుతూ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ కోటిపల్లి మురళీకృష్ణ, మల్లేశ్వరం జనసేన గ్రామ ప్రెసిడెంట్ మేడిచర్ల భాస్కర శివకుమార్, మల్లేశ్వరం జనసేన నాయకులు దాసరి సత్తిరాజు,కోటిపల్లి దుర్గారావు, రంగినేటి సత్తిపండు, మేడిచర్ల వెంకటేశ్వర రావు, తెలుగుదేశం నాయకులు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు అంబటి వెంకటరమణ, కోడూరి శ్రీను పాల్గొన్నారు.

రాయల్ కాపునాడు అభివృద్ధికి పనిచేస్తా

విశాలాంధ్ర - శంఖవరం : రాయల్ కాపునాడు అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని అడపా సోమేష్ పేర్కొన్నారు. కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాల రాయల్ కాపునాడు కాకినాడ జిల్లా అధ్యక్షులుగా అడపా సోమేశ్వరరావు (సోమేష్)ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు గంగల వీరాంజనేయులు నుంచి నియామక పత్రం అందినట్లు పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా నియామకపత్రం అందుకున్న అడపా సోమేష్ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని అన్నారు. కాపునాడు అభివృద్ధికి విద్య, ఉద్యోగ, వాణిజ్య, క్రీడా, సాంస్కృతిక తదితర రంగాల్లో కాపు, తెలగ బలిజ, ఒంటరి కులాల అభివృద్ధికి ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయ రంగంలో అభివృద్ధికి కృషి చేస్తానని, కాకినాడ జిల్లా పరిధిలో పార్లమెంట్ అసెంబ్లీ సెగ్మెంట్ మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి కాపునాడు అనుబంధ సంఘాలైన మహిళ కాపునాడు, యువ కాపునాడు, కాపునాడు మీడియా కో ఆర్డినేటర్ల నియామకంలో స్థానిక కాపు సంఘీయులకు కుల ధృవీకరణ పత్రాలు అందించడంలో మండల రెవెన్యూ అధికారి వారికి సహాయకారిగా ఉంటూ ప్రభుత్వ పథకాలను అందరికీ అందేలా కృషి చేస్తానని సమైక్య కాపు నినాదంతో వారు అభివృద్ధికి ఎల్లవేళలా తనవంతు సహాయ సహకారాలు అందిస్తారని పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

విశాలాంధ్ర - రాజానగరం : మండల కేంద్రమైన రాజానగరంలోని ఏడీబి రోడ్డు పై మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మీసాల అరుణ(28) అక్కడికక్కడే మృతి చెందగా మరో మహిళ గాయాలపాలయ్యారు. ఈ ప్రమాదానికి సంబంధించి రాజానగరం పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం రంగంపేట మండలం ఎస్టి రాజాపురం గ్రామానికి చెందిన మీసాల అరుణతో పాటు తన సోదరి స్కూటీపై రాజమహేంద్రవరం లోని ఓ దేవాలయానికి వెళ్లి తిరిగి ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యంలో అదే మార్గంలో పుల్లల లోడుతో వెళు న్న ట్రాక్టర్‌కుఅదనంగా మరో ట్రక్ తగిలించి వెళ్తుందన్నారు. సరిగ్గా సాక్షి కార్యాలయం సమీపం వద్దకు వచ్చేసరికి ఎదురుగా వస్తున్న కారుని తప్పించే తరుణంలో ట్రాక్టర్ డ్రైవర్ సడెన్ బ్రేక్ వేయడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుందన్నారు. అరుణ నడుం పై నుండి ట్రాక్టర్ వెళ్లిపోవడంతో అరుణ అక్కడికక్కడే మృతి చెందినట్లు చెప్పారు. వెనుక కూర్చున్న మరో మహిళకి గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు తెలుస్తోంది. మృతురాలి భర్త హైదరాబాద్ లో సాఫ్టువేర్ ఉద్యోగం చేస్తున్నారు. ఆమెకు ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. పంచనామా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని తరలించారు. ఈ మేరకు ఎస్ఐ వై.సుధాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జిన్నూరుకు పుట్టినరోజు శుభాకాంక్షలు

విశాలాంధ్ర - ఉప్పలగుప్తం : ఉప్పలగుప్తం మండలం నంగవరం సర్పంచ్, రాష్ట్ర ఉద్యానవన విశ్వవిద్యాలయ బోర్డు డైరెక్టర్ జిన్నూరి వెంకటేశ్వరరావు జన్మదినం సందర్భంగా ఆయనను సన్మానిస్తున్న జడ్పీటీసీ గెద్దం సంపదరావు, సన్నవిల్లి-నంగవరం ఎంపీటీసీ వంగా గిరిజా నాగకుమారి, మాజీ సర్పంచ్ శీలం సూరిబాబు నాయకులు కార్యకర్తలు, అధికారులు పుట్టినరోజు శుభాకాం క్షలు తెలిపారు.

పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఆయుధ పూజ

విశాలాంధ్ర - అమలాపురం : జిల్లా పోలీస్ ఆర్మ్ రిజర్వ్ ప్రధాన కార్యాలయంలో మంగళవారం ఘనంగా ఆయుధ పూజ నిర్వహించారు. జిల్లా పోలీసులు వినియోగించే ఆయుధాలు, వాహనాలకు జిల్లా ఎస్పీ ఎస్. శ్రీధర్ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం ఉదయం జిల్లా పోలీసు ఆయుధాగారం, మోటారు ట్రాన్స్‌పోర్టు విభాగాల్లో దుర్గామాత చిత్రపటానికి జిల్లా ఎస్పీ ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా ప్రజలకు, పోలీసు శాఖ అధికారులు, సిబ్బందికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియచేస్తూ దుర్గామాత ఆశీస్సులతో జిల్లా ప్రజలు ప్రశాంతంగా, సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. జిల్లా పోలీసులకు వారి దైనందిన విధులు, సేవల్లో విజయాలు చేకూరా లన్నారు. ఈ పూజా కార్యక్రమాలలో ఎస్పీ వెంట అదనపు ఎస్పీ ఎస్. ఖాదర్ బాషా, అమలాపురం డీఎస్పి ఎం. అంబికా ప్రసాద్, ఎఆర్ డీఎస్పి జిల్లా ఆర్మ్ రిజర్వ్ పోలీస్ అధికారులు సిబ్బంది, జిల్లా పోలీస్ కార్యాలయ వివిధ విభాగాల ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

23వ లక్ష రుద్రాక్ష పూజ ఆహ్వాన శుభ పత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురంలో వేంచేసి ఉన్న శ్రీ సర్వమంగళ రామలింగేశ్వర ప్రసన్న ఆంజనేయ షిరిడి సాయి స్వామి వారి ఆలయంలో కార్తీకమాస బహుళ త్రయోదశి డిసెంబర్ 10వ తేదిన ప్రారంభించే 23వ లక్ష రుద్రాక్ష పూజ ఆహ్వాన శుభ పత్రిక స్థానిక చందనా బ్రదర్స్ నిర్వాహకులు దొంతంశెట్టి శ్రీధర్ ఆలయ ప్రాంగణమున విజయదశమి మహా పర్వదినమున సాయంత్రం 6:30 నిమిషములకు శమీ వృక్షమునకు పూజలు చేసి ఆహ్వాన శుభ పత్రికను ఆవిష్కరించారు. వీరిని ఆలయ కమిటీ చైర్మన్ మాచి రాజు రవికుమార్ ఆలయ సాంప్రదాయ ప్రకారము శేష వస్త్రము, రుద్రాక్ష మాలతో సత్కరించినారు. గత 22 సంవత్సరముల నుంచి కాశీ పుణ్యక్షేత్రం నుండి తెచ్చిన పంచముఖి రుద్రాక్షలతో లక్ష రుద్రాక్ష పూజ శ్రీ సర్వ మంగళ దేవి అమ్మవారికి లక్ష కుంకుమార్చన, శ్రల మోక్ష గణపతికి లక్ష దూర్వార్చన, శ్రీ షిరిడి సాయినాధునికి లక్ష బిల్వార్చన, శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారికి లక్ష తమలపాక పూజ ఇత్యాది పూజాది కార్యక్రమములు ఆంధ్ర రాష్ట్రంలో మరెక్కడ జరుపని విధంగా లక్ష రుద్రాక్ష పూజా కార్యక్రమమాలు భక్తజనుల నడుమ అత్యంత వైభవంగా జరుపుతున్నామని రవి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వాడ్రేవు శ్రీనివాసరావు, యర్రమిల్లి పాండురంగారావు, వాడ్రేవు గురవరాజు, ఇవటూరి రవిసుబ్రహ్మణ్యం, కాళ్లకూరి బుజ్జి, కాలే సాయి ప్రసాద్ పాల్గొన్నారు.

బాబాను తాకిన సూర్య కిరణాలు

విశాలాంధ్ర - అనపర్తి : స్థానిక సనాతన ధర్మ పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు రెడ్డి సురేష్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ బాల రాజేశ్వరి పీఠంలో కొలువై ఉన్న శిరిడి సాయిబాబా విగ్రహాన్ని సూర్యకిరణాలు తాకాయి. మంగళవారం ఉదయం 6:54 గంటలకు బాబాను సూర్యకిరణాలు తాకాయని రెడ్డి సురేష్ శర్మ తెలిపారు. 30 నిమిషాల పాటు సూర్యకిరణాలు బాబాను తాకడంతో భక్తులు దర్శించుకుని ఆనందంతో పులకించి పోయారు.కాగా బాబాను అత్యంత సుందరంగా అలంకరించి మొక్కలతో చుట్టూ బృందావనంగా తీర్చిదిద్దిన రెడ్డి సతీష్ ను పలువురు అభినందించారు.

చంద్రబాబు క్షేమం కోరుతూ నరసన్న ఆలయంలో పూజలు

విశాలాంధ్ర - రాజానగరం/కోరుకొండ : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు త్వరలోనే అక్రమ కేసులు నుండి బయటకు రావాలని కోరుతూ చంద్రబాబు కోడలు,టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణి పుణ్య క్షేత్రమైన కోరుకొండ నరసన్న ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజులు చేపట్టారు. మండల కేంద్రమైన కోరుకొండ గ్రామంలో కోరిన కోరికలు నెరవేర్చే స్వామిగా ప్రసిద్ధిగాంచిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని టీడీపీ ముఖ్య నేతలతో కలిసి నారా బ్రాహ్మణి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ హెూంమంత్రి నిమ్మకాయలు చిన్న రాజప్ప,రాజానగరం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ బొడ్డు వెంకట రమణ చౌదరి సతీసమేతంగా బ్రాహ్మణి కలిసి మనోధైర్యంగా ఉండలని,తామంతా బాబు వెంటే ఉన్నామని చెప్పారు.

చెడుపై మంచి విజయం తథ్యం

విశాలాంధ్ర - సీతానగరం/కోరుకొండ: చెడు పై మంచి ఎప్పుడూ విజయం తథ్యం అని రాజానగరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి బత్తుల బలరామకృష్ణ అన్నారు. టిడిపి జనసేన సమన్వయ కమిటీ సమావేశానికి హాజరు కావడానికి బూరుగుపూడి విమానాశ్రయం చేరుకొన్న జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ కు రాజానగరం నియోజకవర్గ ఇన్‌చార్జి బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో జనసేన నాయకులు, జన సైనికులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బలరామకృష్ణ మాట్లాడుతూ దసరా పర్వదినం నాడు సమన్వయ కమిటీ భేటీ శుభ పరిణామంఅన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన సమన్వయ కమిటీ సభ్యులు కందుల దుర్గేష్, అనుశ్రీ సత్యనారయణ, సీతానగరం మండల అధ్యక్షుడు విజయ్ శంకర్, జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

దాతల సహకారంతో పోలీసుశాఖకు కొత్త వాహనాలు

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జిల్లా పోలీసు విభాగానికి జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ కృషితో ఆరో ఇండస్ట్రీస్, కాకినాడ స్పెషల్ ఎకనమిక్ జోన్, మూలపేట వారు జిల్లా పోలీసు శాఖకు 33 లక్షల రూపాయల విలువైన మూడు బోలేరో వాహనాలను సమకూర్చి అందించారు. కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయం ప్రాంగణంలోని పోలీస్ మోటార్ ట్రాన్స్పోర్ట్ కార్యాలయం వద్ద జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఆరో ఇండస్ట్రీస్ ప్రతినిధులైన ఎం. వీరారెడ్డి, చీఫ్ సెక్యూరిటీ కన్సల్టెంట్ శేషాచలం, అసిస్టెంట్ మేనేజర్‌లతో కలిసి ఈ వితరణ చేసిన బొలేరో వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. అడిగిన వెంటనే ముందుకు వచ్చి జిల్లా పోలీసు శాఖకు ఈ మూడు బొలెరో వాహనాలను సమకూర్చిన ఆరో ఇండస్ట్రీస్ యాజమాన్యానికి, ఇందుకు సహకరించిన ఇతర అధికారులకు ఎస్పీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ మూడు వాహనాలను తొండంగి, అన్నవరం, తుని రూరల్ పోలీసు స్టేషన్‌లకు దైనందిన పోలీసు విధులలో ఉపయోగించే నిమిత్తం కేటాయించినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట అడిషనల్ ఎస్పీలు పరిపాలన పి శ్రీనివాస్, ఆర్మ్ రిజర్వ్ బి సత్యనారాయణ, కాకినాడ డిఎస్పీ పి మురళీకృష్ణా రెడ్డి, దిశ డిఎస్పి జయరాం ప్రసాద్, పోలీస్ మోటార్ ట్రాన్స్పోర్ట్ కార్యాలయం అధికారులు సిబ్బంది వున్నారు.

శ్రీ బాలాత్రిపుర సుందరీ అమ్మవార్లను దర్శించుకున్న కలెక్టర్ కుటుంబ సభ్యులు

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం రూరల్ : చెడుపై మంచి సాధించిన విజయానికి మారుపేరుగా ప్రతి ఏటా దసరా నవరాత్రులు జరుపు కుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ కె. మాధవీలత పేర్కొన్నారు. మంగళ వారం స్థానిక రాజమహేంద్రవరం దేవిచౌక్ లో వేంచేసి ఉన్న ప్రముఖ శ్రీ బాలాత్రిపుర సుందరి దేవి ఆలయంలో శ్రీ రాజరాజేశ్వరీ దేవి అమ్మవార్ల అలంకరణలో ఉన్న అమ్మవారిని కుటుంబ సభ్యులుతో కలిసి అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. తూర్పు గోదావరి జిల్లా, రాజమహేంద్రవరంకు దేవిచౌక్ అమ్మవార్ల ఆలయానికి దర్శనీయ ప్రదేశంగా ఒక ప్రత్యేకత ఉందని అన్నారు. జిల్లా ప్రజలు సుఖ: సంతోషాలతో ఉండాలని అమ్మవార్లను కోరుకున్నట్టు కలెక్టర్ పేర్కొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొనడం మంచి అనుభూతిని కల్గించిందని మాధవీలత పేర్కొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు కలెక్టర్ దంపతులకు స్వాగతం పలికి, అమ్మవారి సన్నిధిలో పూజాది కార్యక్రమాలు నిర్వహింప చేశారు. అనంతరం అమ్మవారి ప్రసాదం , చిత్రపటాన్ని బహూకరించారు.

సత్యదేవుని దర్శించుకున్న ఓంకార్

విశాలాంధ్ర - అన్నవరం : అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారిని ప్రముఖ యాంకర్ ఓంకార్ వ్రతమాచరించి దర్శించుకున్నారు. దేవస్థానం అధికారులు ఆయనకు స్వాగతం పలికారు. దర్శనానం తరం ఓంకార్ మాట్లాడుతూ తన దర్శకత్వంలో ఈ మధ్య ఓటిటి ప్లాట్ ఫామ్‌లో తెరకెక్కిన మాన్షన్ 24 విజయవంతంగా సక్సెస్ అయిన నేపథ్యంలో స్వామివారి సన్నిధికి వచ్చానని తెలిపారు. దర్శనానంతరం స్వామి వారి తీర్థ ప్రసాదములు స్వీకరించి వేద పండితులచే ఆశీర్వచనాన్ని పొందారు. ఆయనతోపాటు భాగవతి వెంకట చలపతి, బాబీ, రుషి, శ్రీను, నాని తదితరులు ఉన్నారు.

చంద్రబాబు విడుదల కోరుతూ జవహర్ పూజలు

విశాలాంధ్ర-కొవ్వూరు : తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ కేసుల నుంచి త్వరగా బయటకు రావాలని మాజీ మంత్రి జవహర్ అన్నారు. నందమూరు గ్రామంలో దేవీ నవరాత్రుల మహెూత్సవంలో పాల్గొని దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆధారాలు లేని అక్రమ కేసులలో చంద్ర బాబును జైలుకు పంపారని అన్నారు. చెడుపై మంచి విజయం సాధించే విజయదశమి చంద్రబాబు జీవితంలో విజయం సాధిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కంటిపూడి గంగాభవాని, వెంకట సతీష్ చౌదరి , పార్లమెంట్ తెలుగు రైతు కార్య నిర్వహక కార్యదర్శి పి.వి.వి భద్రం గారు, గ్రామ టీడీపీ నాయకులు గన్నమని సురేష్, టీడీపీ సీనియర్ నాయకులు వల్లభనేని నాగేశ్వరరావు, కొవ్వూరు వాసవి క్లబ్ ప్రెసిడెంట్ తీగల రవి కుమార్, పెదవేరి శ్రీనివాసరావు, టీడీపీ జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌టిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సతీష్

విశాలాంధ్ర - తాళ్లపూడి : మండలంలోని గజ్జరం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న గొంతి సతీష్ తూర్పుగోదావరి జిల్లా వై.ఎస్సార్. టి.ఎఫ్ ఉపా ధ్యాయ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపికయ్యారు. గతంలో వై.ఎస్సార్. టి.ఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్నారు. ఇటీవల ఆయనను తూర్పుగోదావరి జిల్లా వై ఎస్ ఆర్ టి.ఎఫ్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నట్టు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గెడ్డం సుధీర్, జిల్లా అధ్యక్షులు కవల వెంకటరావు ధన్యవాదాలు తెలియజేశారు. నవంబర్లో జిల్లా పూర్తిస్థాయి కార్యవర్గంను వెల్లడిస్తామని తెలిపారు.

మనం చేద్దాం - జగనాసుర దహనం

విశాలాంధ్ర - తాళ్లపూడి : తాళ్లపూడి మండలంలోని పలు గ్రామాల్లో టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు అరెస్ట్‌కు నిరసనగా కార్యక్రమాలు చేపట్టారు. అన్నదేవర పేటలో టీడీపీ కార్యాలయం వద్ద మనం చేద్దాం - జగనా సుర దహనం కార్యక్రమాన్ని చేపట్టారు. పోచవరం గ్రామం లో టీడీపీ నాయకులు అనపర్తి ప్రసాద్ ఆధ్వర్యంలో జగనాసుర దహనం చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువగళం సభ్యులు భరత్ , నరేంద్ర, జగన్, వినోద్, విజయ్,బంగారం, రాజు, రమణ, శివ, తదితరులు పాల్గొన్నారు. పెద్దేవలో తీగిరిపల్లి గోపి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.

కనకదుర్గ అమ్మవారి గ్రామోత్సవం

విశాలాంధ్ర - పిఠాపురం టౌన్ : కాకినాడ జిల్లా పిఠాపురంలో శ్రీ నవదుర్గ యువ దర్భ మండల్ ఆధ్వర్యంలో భవానిమాత నవరాత్రి మహెూత్సవాలు ఘనంగా ముగిసాయి. రాజస్థానీలు ఈ ఉత్సవాలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. మంగళవారం అమ్మవారి గ్రామోత్సవం సాంప్రదాయ నృత్యాలతో నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్, బజరంగదళ్ నాయకులు వేంకటేశ్వరరావు మాట్లాడుతూ లోకమంతా సుభిక్షంగా ఉండాలని యువ దర్భ మండల్ ఆధ్వర్యంలో రాజస్థానుకు చెందిన మార్వాడీలు సుమారు 10 సంవత్సరాలుగా అమ్మవారి ఉత్సవాలు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.